


దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 01 సంచిక : 340 శనివారం 7-12-2024 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

## పోలీస్ పేరు చెబితే నేరగాళ్లలో
# వణుకు పుట్టాలి

**గంజాయి, కొకైన్, హెరాయిన్ రాష్ట్రాన్ని పట్టిపీడిస్తున్నాయని వాటిని నిర్మూలించాలి**

**ట్రాన్స్ జెండర్ లకు ఇందిరమ్మ ఇండ్లు**

**అవినీతి పోలీసు అధికారులతో అందరికీ చెడ్డ పేరు**

**ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఎస్డీఆర్ఎఫ్ ప్రారంభోత్సవం లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**తొలి సమయం, ప్రధాన ప్రతినిధి మహబూబాబాద్**

పోలీస్ పేరు చెబితే రాష్ట్రంలో నేరగాండ్ల గుండెలో వణుకు పుట్టాలని గంజాయి ఇతర మాదక ద్రవ్యాలు రాష్ట్రంలో పట్టిపీడిస్తున్నాయని వాటిని నిర్మూలించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఇవాళ ఎస్డీఆర్ఎఫ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర విపత్తు నిర్వహణ దళాన్ని ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి ప్రారంభించారు. సందర్భంగా మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తయ్యిందని, ఒత్తిడి, పైరవీలకు తావులేకుండా పోలీసుశాఖలో పదోన్నతులు, బదిలీలు చేశామని సీఎం అన్నారు. పీజీలు, పీహెచ్‌డీలు చేసినవారూ కానిస్టేబుళ్లుగా వస్తున్నారని వ్యాఖ్యానించారు. సైబర్, డ్రగ్స్ పేరుతో కొత్త నేరాలు పుట్టుకొస్తున్నాయని, సైబర్‌క్రైమ్ నివారణ దిశగా యువతకు ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు.

టీజీన్యాబ్‌కు డీజీపీ స్థాయి అధికారిని నియమించామని గుర్తుచేశారు. ఈ మేరకు అంతముందు సీఎం రేవంత్?రెడ్డి ఎన్టీఆర్ మార్గ్ వద్ద జెండా ఊపి ఎస్డీఆర్ఎఫ్ వాహనాలు, బోట్లను ప్రారంభించారు. అనంతరం హెచ్‌ఎండీఏ మైదానంలో ఏర్పాటు చేసిన ఎస్డీఆర్ఎఫ్ స్టాల్?ను సందర్శించారు. ఎస్డీఆర్ఎఫ్ లోగోను ఆవిష్కరించి ప్రజలను ఉద్దేశిస్తూ మాట్లాడారు. తెలంగాణకు రావాలంటే డ్రగ్స్ రవాణాదారులు భయపడాలని సీఎం పునరుద్ఘాటించారు . డ్రగ్స్ విషవలయం గురించి పాఠశాలలు, కళాశాలల్లో చెప్పాలని సూచించారు. ప్రత్యేక శిక్షణ తీసుకున్న వారితో విద్యార్థులకు పాఠాలు చెప్పాలని తెలిపారు. పిల్లల భవిష్యత్తు గురించి పాఠశాల యాజమాన్యాలకు బాధ్యత ఉండాలని పేర్కొన్నారు.'నేరగాళ్ల హోదా చూసి పోలీసులు వెనక్కి తగ్గవద్దు. వాళ్లకు ప్రొటోకాల్ వర్తించదని పోలీసులు గ్రహించాలి. పోలీసులు తమ సమస్యలను ఉన్నతాధికారులకు చెప్పాలి' –



ట్రాన్స్‌జెండర్లకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు :. ట్రాన్స్‌జెండర్ల సమస్యలను మానవీయ కోణంలో చూస్తామని, వారిని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా నియమిస్తున్నామని తెలిపారు. ట్రాన్స్‌జెండర్లకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామని చెప్పారు.విద్యాసంస్థల యాజమాన్యాలతో కమిషనర్లు సదస్సులు నిర్వహించాలని సీఎం రేవంత్? ఆదేశించారు. డ్రగ్స్, గంజాయి కేసులు త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి 6 నెలల్లోగా తీర్పులు వచ్చేలా చూస్తామని వెల్లడించారు. హైదరాబాద్‌లో చెరువులు, నాలాలు రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. విధినిర్వహణలో మరణించిన పోలీసుల కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.రాష్ట్రంలో 14 వేల మంది హోంగార్డులు ఉన్నారని, వారికి రోజుకు రూ.వెయ్యి వేతనం ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. వీక్లీ పరేడ్ అలవెన్స్ రూ.200 చేస్తామని తెలిపారు. మరణించిన హోంగార్డుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ఇస్తామని చెప్పారు. హోంగార్డులకు మెరుగైన వైద్యసాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పోలీసుల పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందిస్తామని, ఇప్పటికే యంగ్‌ఇండియా పోలీసు స్కూలుకు 50 ఎకరాలు కేటాయించామని గుర్తుచేశారు. హోంగార్డు నుంచి డీజీపీ వరకు ఏ అధికారి పిల్లలైనా ప్రవేశం పొందవచ్చని తెలిపారు.

## విద్యార్థుల్ని మేము ఎవరెస్ట్ ఎక్కిస్తుంటే...
# ప్రభుత్వం పాడె ఎక్కిస్తోంది

**దళితుల అభివృద్ధికి సైతం ఈ ప్రభుత్వం వ్యతిరేకం**

**దళిత బంధు పెంచి ఇస్తామంటూ హామీ ఇచ్చి మోసం**

**అసెంబ్లీ సమావేశాలను కనీసం నెల రోజులపాటు నిర్వహించాలి**

**భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**హైదరాబాద్, డిసెంబర్ 6 :** అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా భారత రాష్ట్ర సమితి ) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. "అంబేద్కర్ వారసత్వం, లెగసీ సమాజానికి తెలియకూడదనే దురుద్దేశంతో, అంబేద్కర్ వ్యతిరేక ఆలోచనా విధానంతో ఆయన వర్ధంతిని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించడం లేదు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అతిపెద్ద అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వం కనీసం పూలమాల కూడా వెయ్యట్లేదు. దళితులందరికీ సమాజంలోని ప్రజలందరికీ స్ఫూర్తినిచ్చే అంబేద్కర్ భారీ విగ్రహాన్ని ఎందుకు నిర్లక్ష్యం చేస్తుందో రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పాలి. దీని వెనుక ఉన్న లక్ష్యాలను రాష్ట్ర ప్రభుత్వం తెలియజేయాలి. కేవలం కాంగ్రెస్ హై కమాండ్ ఉద్దేశాలతోనే అంబేద్కర్ విగ్రహానికి అవమానం చేస్తున్నారా?" అని కేటీఆర్ ప్రశ్నించారు. "ప్రకాష్ అంబేద్కర్ చేత ప్రారంభించిన మహా విగ్రహానికి ఎందుకు అవమానం చేస్తుంది? తాళాలు వేసి బంధించి కనీసం శుభ్రపరచకుండా ఎందుకు పెట్టింది. బీఆర్ఎస్ పైన అక్కసు ఉంటే దానిని అంబేద్కర్ విగ్రహం పైన ఎందుకు చూపిస్తున్నారు. అంబేద్కర్‌కు నివాళులు అర్పించకుండా అడ్డుకుంటుంది మమ్మల్ని కాదు అంబేద్కర్ వారసులను అంబేద్కర్ ఆలోచన విధానాన్ని. అంబేద్కర్‌కి నివాళులు అర్పించాలనే ఇంగిత సంస్కారం లేని కుసంస్కారి రేవంత్ రెడ్డి. ప్రపంచం అబ్బురపడిన మహా మేధావి అంబేద్కర్ గారిని స్మరించుకునేందుకు ప్రపంచవ్యాప్తంగా ఎక్కడికక్కడో విగ్రహాలు ఏర్పాటు చేసుకున్నారు. అదే స్ఫూర్తితో దేశానికి ఒక గొప్ప సందేశం ఇచ్చేలా ఏర్పాటు చేసుకున్న 125 ఫీట్ల అంబేద్కర్ విగ్రహం పైన ప్రభుత్వం కావాలని నిర్లక్ష్యం వహిస్తున్నది" అని కేటీఆర్ అన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానానికి అంబేద్కర్ విగ్రహానికే కాదు దళితుల అభివృద్ధికి సైతం ఈ ప్రభుత్వం వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నది. దళిత బంధు పెంచి ఇస్తామంటూ ఎన్నికల్లో హామీ ఇచ్చి మోసం చేసింది. దళిత బంధు చెక్కులను రద్దుచేసి వారి జీవితాలను మారకుండా చేస్తున్నది. పేద దళిత గిరిజన బహుజన బిడ్డలను ఉన్నత చదువుల కోసం గత ప్రభుత్వం విదేశాలకు పంపిస్తే%ా% ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఓర్వలేక వారి ఓవర్సీస్ స్కాలర్షిప్పులను నిలిపివేశారు. తెలంగాణ బిడ్డలు విదేశాల్లో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. గురుకుల విద్యార్థులను మేము ఎవరెస్ట్ ఎక్కిస్తే, ఈ ప్రభుత్వం వారిని పాడె ఎక్కిస్తోంది.

## రాజ్యసభలో నోట్ల కలకలం

**222 సీటు వద్ద రూ. 500 కట్టలు**



**న్యూఢిల్లీ, డిసెంబర్ 6:** పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఎగువ సభ లో భారీగా నగదు పట్టుబడింది. ఎంపీ అభిషేక్ సింఘ్వీ సీటు వద్ద నోట్ల కట్ట లభ్యమైనట్లు రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ తాజాగా వెల్లడించారు. సాధారణ భద్రతా తనిఖీల్లో భాగంగా గురువారం సభ వాయిదా పడిన తర్వాత సెక్యూరిటీ సిబ్బంది తనిఖీలు నిర్వహించినట్లు చైర్మన్ తెలిపారు. ఈ తనిఖీల్లో రూ.500 నోట్లతో ఉన్న నగదు కట్టను గుర్తించినట్లు చెప్పారు. సీటు నంబర్ 222 నుంచి భద్రతా అధికారులు కరెన్సీ నోట్లను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఆ సీటు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం నుంచి ఎన్నికైన ఎంపీ అభిషేక్ మను సింఘ్వీనికి కేటాయించిందిగా గుర్తించినట్లు చైర్మన్ వెల్లడించారు. ఈ అంశంపై విచారణకు ఆదేశించినట్లు ధన్‌ఖర్ వెల్లడించారు. మరోవైపు తాజా ఘటనపై కాంగ్రెస్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ అంశంలో సింఘ్వీ పేరును ప్రస్తావించడంపై మల్లికార్జున ఖర్గే అభ్యంతరం వ్యక్తం చేశారు.

## వివక్షకు వ్యతిరేకంగా జీవితాంతం
# పోరాడిన మహనీయుడు

**అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు అసాధారణం**

**బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ : మాజీ సీఎం కేసీఆర్**



**హైదరాబాద్, డిసెంబర్ 6:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా దేశానికి వారందించిన సేవలను, అనితర సాధ్యమైన కృషిని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్య అనంతరకాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడం లో బాబాసాహెబ్ కనబరిచిన దార్శనికత మహోన్నతమైన దని కేసీఆర్ కొనియాడారు. దేశంలో రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా అంబేద్కర్ పొందుపరిచిన ఆర్టికల్ 3, ఈ దిశగా వారి దార్శనికత, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మార్గం చూపిందని గుర్తు చేశారు. వారి విశేష కృషిని, వారు అందించిన స్ఫూర్తిని చాటేందుకు ప్రపంచంలోనే అత్యంత మహోన్నతమైన రీతిలో వారి స్ఫురద్రూపాన్ని తెలంగాణాలో అత్యంత ఎత్తయిన విగ్రహం గా నిలుపుకున్నామన్నారు. దేశ పాలనకు తన రాజ్యాంగం ద్వారా బాటలు వేసిన బీఆర్ అంబేద్కర్ ఘనమైన కీర్తిని చాటేందుకు దేశ చరిత్రలోనే మునుపెన్నడూ లేనివిధంగా తెలంగాణ పాలనా భవనానికి 'డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ స్టేట్ సెక్రటేరియట్' అని పేరు పెట్టుకున్నామని తెలిపారు. వివక్షకు వ్యతిరేకంగా తన జీవితకాలం పోరాడిన అంబేద్కర్ అజరామర కీర్తిని ప్రపంచానికి చాటేందుకు తమ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. అనేక విప్లవాత్మక కార్యక్రమాలను అమలు చేసిందని తెలిపారు. అంటరాని వర్గాలుగా తర తరాలుగా వివక్షకు గురవుతున్న దళిత సమాజాన్ని ఆర్థికంగా బలోపేతం చేసి వారి సామాజిక గౌరవం ఇనుమడింప చేసే దిశగా, అంబేద్కర్ స్ఫూర్తితోనే నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం దళితబంధు పథకం అమలు చేసిందన్నారు. దళిత జీవితాల్లో వెలుగులు నింపే దిశగా దళిత బంధు సత్ఫలితాలు సాధించిందని తెలిపారు. అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ అన్ని రంగాల్లో వివక్ష లేని సమ సమాజ నిర్మాణానికి అవసరమైన కృషి చేయడం ద్వారానే, అంబేద్కర్ మహనీయునికి మనం ఘన నివాళి అర్పించగలమని కేసీఆర్ పేర్కొన్నారు.

## రేవంత్ రెడ్డి హోదా, స్థాయిని
# మరిచి మాట్లడుతున్నారు

**చిల్లర మాటలు మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి**

**మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం**



**హైదరాబాద్, డిసెంబర్ 6:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన హోదాను, స్థాయిని మరిచి చిల్లర మాటలు మాట్లాడుతున్నారని బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కిషన్ రెడ్డికి డీఎన్ఏ పరీక్ష జరగాలంటూ ఆయన చేసిన వ్యాఖ్యలకు శిక్ష తప్పదని హెచ్చరించారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నివాళులర్పించిన ఈటల మాట్లాడుతూ... రాజ్యాంగ స్ఫూర్తిని ప్రధాని మోదీ సమున్నతంగా కాపాడుతున్నారన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకున్న ప్రభుత్వాలు ప్రజలకు సేవకులుగా ఉండాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మోసపూరిత హామీలతో ప్రజలను దగా చేస్తోందని విమర్శించారు. ప్రజలకు ఏం మంచి చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం సంబరాలు చేసుకుంటుందో చెప్పాలన్నారు. ప్రజాక్షేత్రంలో తాము ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామన్నారు. రేవంత్ రెడ్డి ఈ ఏడాది కాలంలో ఏం చేశారని అన్ని వర్గాలు ప్రశ్నిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ దుర్మార్గాలను ఖండిస్తూ నిర్వహించబోయే సభకు జేపీ నడ్డా హాజరవుతారని తెలిపారు.

# బంగాళాఖాతంలో మరో అల్పపీడనం!

**తెలుగు రాష్ట్రాల్లో ప్రభావం చూపే అవకాశం**

**హైదరాబాద్, డిసెంబర్ 6:** దక్షిణాదిన దడ పుట్టించిన ఫెంగల్ తుపాన్ తీరం దాటడంతో అంతా హమ్మయ్య అనుకున్నారు. ఫెంగల్ తుఫాను బలహీనపడి అల్పపడీనంగా మారి అరేబియా సముద్రంలోకి ప్రవేశించింది. దీంతో ఇప్పట్లో వానలు మళ్లీ రావులే అని జనాలు సంబరపడ్డారు. కానీ ఇంతలో వాతావరణ శాఖ మరో సంచలన వార్త అందించింది. తాజాగా బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనున్నట్టు వాతావారణ శాఖ వెల్లడించింది. ఈ మేరక శుక్రవారం వాతావరణ శాఖ ప్రకటన జారీ చేసింది. దీని ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాలో వాతావరణం మేఘావృతమై ఉంటుంది. కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురుస్తుందని తెలిపింది. డిసెంబర్ 6,7 తేదీల్లో ఏర్పడే ఆవర్తనం దక్షిణ దిశగా పయనించే అవకాశం ఉన్నట్టు పేర్కొంది. అది డిసెంబర్ 7 నాటికి అల్పపీడనంగా మారనున్నట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ప్రకటించింది. అది వాయువ్య దిశగా పయనించి డిసెంబర్ 12 నాటికి తమిళనాడు–శ్రీలంక తీర రేఖకు చేరుకుంటుందని అంచనా. దీని ప్రభావంతో తమిళనాడులోని దక్షిణ కోస్తా జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. చెన్నైలోని కొన్ని ప్రాంతాలు, దాని శివారు ప్రాంతాల్లో శుక్రవారం ఉరుములు, మెరుపులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని చెన్నై వాతావరణ శాఖ తెలిపింది.

# రేషన్ బియ్యం అక్రమ తరలింపుపై ఉక్కుపాదం

**దోషుల్ని పట్టుకునేందుకు ఏపీలో సిట్ ఏర్పాటు**

**అమరావతి,డిసెంబర్ 6:** ఆంధ్రప్రదేశ్ లో రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు కూటమి ప్రభుత్వం ఇప్పటికే పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. ఈ వ్యవహారంలో ఇప్పటి వరకు మొత్తం 13ఎఫ్ఐఆర్‌లు నమోదవగా..వాటిపై లోతుగా దర్యాప్తు చేసి ఈ రేషన్ అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిని బయటకు లాగేందుకు ప్రత్యేక శ్రద్ధచూపుతోంది.ఇందులో భాగంగానే రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ప్రత్యేకమైన సిట్ ను ఏర్పాటు చేసింది.

ఆరుగురు పోలీసు ఉన్నతాధికారులతో ఏర్పాటైన ఈ సిట్‌కు చీఫ్‌గా వినీత్ బ్రిజ్ లాల్‌ని నియమించింది. సిట్ బృందంలో ఇద్దరు ఐపీఎస్‌లు, నలుగురు డీఎస్పీలు ఉంటారు. ఇప్పటి వరకు నమోదైన ఎఫఐఆర్‌లపై లోతుగా దర్యాప్తు చేసి 15రోజులకు ఒకసారి ప్రభుత్వానికి సిట్ నివేదిక ఆంధ్రప్రదేశ్‌లో ఉచితంగా సప్లై చేసే రేషన్ బియ్యం పక్కదారి పడుతోందని కొందరు అక్రమార్కులు..అడ్డదారిలో దేశం నుంచే దాటిస్తున్నారని ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగానే గత నెల రోజుల నుంచి కాకినాడ పోర్టు ద్వారా అక్రమంగా ఆఫ్రికాతో పాటు మరికొన్ని దేశాలకు రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నట్లుగా గుర్తించింది. దీనిపై ఇప్పటికే పకడ్బంది ఏర్పాట్లు చేసింది. ఒక షిప్‌ను కూడా సీజ్ చేసింది.తాజాగా ఈ అక్రమ రేషన్ వ్యవహారాన్ని పూర్తిగా బయటపెట్టేందుకు ప్రభుత్వం ఉమాహేశ్వర్ ,అశోక్ వర్ధన్, బాలసుందరరావు , గోవింద రావు, రత్తయ్య అనే ఆరుగురు ఉన్నతాధికారులో ప్రత్యేకంగా సిట్ ను ఏర్పాటు చేసింది. ఈ ఆరుగురిలో ఇద్దరు ఐపీఎస్ లు, నలుగురు డీఎస్పీలు ఉన్నారు. ఆరుగురు అధికారులో ప్రత్యేక విచారణ బృందాన్ని నియమించింది ప్రభుత్వం.ఈ సిట్‌కు చీఫ్‌గా వినీత్ బ్రిజ్ లాల్‌ని నియమించింది. రేషన్ అక్రమాలతో పాటు విదేశాలు, ఆఫ్రికా కంట్రీస్‌కు తరలిస్తున్నట్లుగా నమోదైన ఎఫ్ఐఆర్‌లపై సిట్ రోజు విచారించనుంది. ప్రతి 15రోజులకు ఒకసారి దీనిపై కేసు పురోగతిపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది. అంతేకాదు ఈ రేషన్ అక్రమాలపై దోషులుగా తేలిన వ్యక్తులను అరెస్ట్ చేసే అధికారాన్ని కూడా సిట్ కు అప్పగించింది ప్రభుత్వం.

# అంబేద్కర్ ఆశయాలకు పాలకులు తూట్లు పొడుస్తున్నారు




**తొలి సమయం మహబూబాబాద్ డిసెంబర్ 6 :** ప్రపంచ మేధావి, భారతరత్న, భారత రాజ్యాంగ కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశించిన సామాజిక న్యాయ వ్యవస్థకు నేటి పాలకులు తూట్లు పొడుస్తున్నారని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా నేడు మహబూబాబాద్ లో అంబేద్కర్ చిత్రపటానికి పూలు జల్లి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని అది ఇచ్చిన స్వేచ్ఛ సమానత్వం సౌబాతృత్వం, లౌకికవాదాలను నేటి పాలకులు రద్దు చేయడానికి ఒకవైపు కుట్రలు చేస్తూనే మరోవైపు అంబేద్కర్ కు నిజమైన వారసులమని అంత అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని అన్నారు.సామాజిక న్యాయం కోసం జరుగుతున్న మహొన్నతమైన వర్గ ఉద్యమాలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని నూతన ప్రజాస్వామిక సమాజాన్ని స్థాపించడానికి ముందుకు రావాలని అన్నారు. మనువాదం గుత్త పెట్టుబడుదారి విధానాన్ని సామ్రాజ్యవాదుల అండతో దేశ ప్రజలను దోచుకుంటున్నారని అన్నారు. కులం,మతం అడ్డుపెట్టుకొని ఓట్ల రాజకీయాలలో చేస్తున్న కుట్రలను ప్రజల అర్థం చేసుకొని తమపై సాగుతున్న వివక్షత దోపిడీ అణచివేతల వ్యతిరేకంగా పోరాటమే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నిజమైన నివాళి అని అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి,కేసముద్రం సంయుక్త మండలాల కార్యదర్శి పైడ్ల యాకయ్య తోపాటు కొమ్మన బోయిన సోమల్లు,రాజు మహేష్ రమేష్ బాలు వెంకట్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం

**- అంబేద్కర్ స్ఫూర్తితోనే రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది**

**- మహనీయుడీ ఆశయాలు కొనసాగిస్తాం.. - ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి..**





**తొలి సమయం తొర్రూరు డిసెంబర్ 6:** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి పూలమాల వేసి అంజలి ఘటించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిబాబా సాహెబ్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు, సామాజిక అసమానతలు రూపుమాపేందుకు తన జీవితాంతం పోరాడారని తెలిపారు,దేశానికి విస్తృత రాజ్యాంగం అందించడానికి చేసిన కృషి మరువలేనిదని అన్నారు అంబేద్కర్ స్ఫూర్తితోనే రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, అంబేద్కర్ పోరాటం లక్షల మందిలో స్ఫూర్తి నింపిందని అన్నారు, మహనీయుని ఆశయాలు సదా కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, వివిధ కులసంఘ నాయకులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో యువ విభాగం కీలకం

**పార్టీలో కష్టపడే వారికి సముచిత గుర్తింపు లభిస్తుంది**

**ప్రపంచంలో అతిపెద్ద ప్రజా ప్రజాస్వామిక పార్టీ కాంగ్రెస్ పార్టీ**

**నూతనంగా ఎన్నికల ప్రక్రియ ద్వారా విజయం సాధించిన యువజన నాయకులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి**





**తొలి సమయం తొర్రూర్ డిసెంబర్ 6:** పాలకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి యువజన కాంగ్రెస్ అధ్యక్ష పీఠం కోసం ఆశావహులకు పోటీ నిర్వహించగా ,పోటీలో నిలిచి ఎన్నికలు ప్రక్రియ ద్వారా యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా విజయం సాధించిన నూతన నియోజకవర్గ, కాంగ్రెస్ మరియు మండల యువజన అధ్యక్షులకు ఎమ్మెల్యే పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి శుభాకాంక్షలు తెలిపి దిశా నిర్దేశం చేసారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గారు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన యువజన కాంగ్రెస్ నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు, కాంగ్రెస్ పార్టీకి సంస్థగతంగా ఎన్ని విభాగాలు ఉన్నప్పటికీ యూత్ కాంగ్రెస్ అత్యంత ప్రత్యేకమైనది అన్నారు అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రత్యేక దృష్టిసారించి, టీపీసీసీ ఎన్నికల ప్రక్రియను తీసుకొచ్చారు అన్నారు ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ కాంగ్రెస్ పార్టీన అన్నారు సామాన్యులను సైతం నాయకులుగా తీర్చిదిద్దిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు, పార్టీలో పని చేసిన వారందరికీ తగిన గుర్తింపు లభిస్తుందని, నూతనంగా ఎన్నికైన నాయకులందరూ,ప్రజలకు అందుబాటులో ఉండి,ప్రజా శ్రేయస్సుకు నియోజకవర్గ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని,తెలిపారు.ఈ కార్యక్రమంలోబ్లాక్ మరియు మండల అధ్యక్షులు, వివిధ మండలాల యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూర్ మున్సిపాలిటీ మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

**నూతన వాహనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి**

**తొలి సమయం తొర్రూర్ డిసెంబర్ 6:** పట్టణంలోని 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి కొనుగోలు చేసిన ఇరవై మూడు లక్షల యాభై వెయ్యిలా నిధులతో రెండు ట్రాక్టర్లు,మరియు పద్నాలుగు లక్షల నలభై నాలుగు వెయ్యిలతో కొనుగోలు చేసిన డోజర్,నూతన వాహనాలను జెండా ఊపి పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పట్టణ ప్రాంతాల అభివృద్ధియే ధ్యేయంగా పని చేస్తున్నారని, తొర్రూర్ మున్సిపాలిటీనీ తెలంగాణ రాష్ట్రంలో మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు పేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రతి ఒక్కరికి అందే విధంగా అధికారులు కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగు సురేందర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు దొంగరి రేవతి, గజానంద్, తునం రోజా, బిజ్జలా మాధవి, కోఆప్షన్ సభ్యులు, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, మండల అధ్యక్షులు సుంచు సంతోష్, అధికారులు, నియోజకవర్గ నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# డిప్యూటీ సీఎంపై పొగడ్తలు

**ఎక్స్ వేదికగా విజయసాయిరెడ్డి ట్వీట్**

**అమరావతి, డిసెంబర్ 6:** నిత్యం ట్విటర్‌లో చురుకుగా ఉండి ఆంధ్రప్రదేశ్ రాజకీయాలతో పాటు దేశ, ప్రపంచ రాజకీయాలపై ట్వీట్ చేస్తున్న వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి తాజాగా మరో ట్వీట్ చేసి ఆసక్తి రేపాడు. ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనను పరోక్షంగా విమర్శిస్తున్న డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌పై పొగడ్తల వర్షం కురిపించాడు. ఆంధ్రప్రదేశ్‌ను 'యంగ్ స్టేట్' గా పోలుస్తూ రాష్ట్రాన్ని 75 ఏళ్ల వయస్సుగల చంద్రబాబు నాయకత్వం ఇక అనవరసరమంటూ వ్యాఖ్యానించారు. పవన్‌కల్యాణ్‌కు జాతీయ స్థాయిలో ఉన్న పాపులారిటీ ,అతని వయసు దృష్ట్యా ఏపీకి నాయకత్వం వహించే సామర్థ్యం ఉందని తాను నమ్ముతున్నానని పేర్కొన్నారు.

# తిరుమలలో పెరిగిన రద్దీ

**తిరుమల,డిసెంబర్ 6:** తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టీబీసీ క్యూలైన్ వరకు వేచి ఉన్నారు. టోకెన్లు లేని భక్తులకు 18 గంటల సమయం పడుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న శ్రీవారికి 21,560 మంది తలనీలాలు సమర్పించారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 2.97 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు. కాగా తిరుపతిలోని తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి కార్తికస్త్రలకు 18 గంటల సమయం పడుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న శ్రీవారికి 21,560 మంది తలనీలాలు సమర్పించారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 2.97 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు. కాగా తిరుపతిలోని తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి కార్తిక స్ర పాల్గొన్నారు.

## పుత్తూరు నుంచి తమిళనాడులోని అత్తిపట్టు కొత్త రైల్వే మార్గం

**తిరుపతి, డిసెంబర్ 6:** పుత్తూరు నుంచి తమిళనాడులోని అత్తిపట్టు కొత్త రైల్వే మార్గం కోసం భూసేకరణ పనులకు రైల్వే శాఖ అనుమతిచ్చింది. 88 కిలోమీటర్ల దూరం కలిగిన ఈ రైల్వే లైనుకు 189 హెక్టార్ల భూములను సేకరించాల్సి వుంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి చెన్నై రైల్వేజోన్‌లో పుత్తూరు-అత్తిపట్టుతో పాటు 185 కిలోమీటర్ల దిండివనం-తిరువణ్ణామలై, 36కిలోమీటర్ల మోరంపూర్-ధర్మపురి,41 కిలోమీటర్ల మన్నార్‌గుడి-పట్టుకోట్టై, 52 కిలోమీటర్ల తంజావూరు- పట్టుకోట్టై లైన్ల భూసేకరణకు రైల్వే శాఖ అనుమతి ఇచ్చింది. చెన్నై హార్బర్‌లో ఎగుమతులు, దిగుమతుల వత్తిడి ఎక్కువ కావడంతో ప్రత్యామ్నాయంగా అత్తిపట్టు హార్బర్‌ను కేంద్రం ఎంపిక చేసింది. బళ్లారి నుంచి ఎగుమతయ్యే ఇనుప ఖనిజాన్ని భవిష్యత్తులో అత్తిపట్టు హార్బర్‌కు మళ్లిస్తారు. ఈ కొత్త రైల్వే మార్గం నారాయణవనం, పిచ్చాటూరు,నాగలాపురం మండలాల మీదుగా అత్తిపట్టుకు చేరుతుంది. ఈ కొత్త రైలు మార్గం రూపుదాల్చితే ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది.

## విజయవాడలో సంగీత నీరాజనం

**కళకారులను ఒక్కసారి మననం చేసుకుద్దాం : మంత్రి దుర్గేష్**

**విజయవాడ, డిసెంబర్ 6 :** నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్, కేంద్రమంత్రి, నటుడు సురేష్ గోపి పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా సామజవరగమన సంగీతాన్ని కేంద్రమంత్రి సురేష్ గోపి పాడి వినిపించారు. మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న సంగీత రంగంలోని కళాకారులను ఒకసారి మననం చేసుకోవడానికి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. విజయవాడలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం ఎంతో గర్వకారణమని తెలిపారు. సంగీత నీరాజనం అంటే సంగీతానికి పునరంకితం అవ్వడమన్నారు. సంగీత నీరాజనం కార్యక్రమాన్ని తుమ్మలపల్లి కళాక్షేత్రంలోనే కాకుండా అమ్మవారి ఆలయం, దుర్గాఘాట్‌లోనూ నిర్వహిస్తున్నామన్నారు. పద్య నాటకం మనకు మాత్రమే సొంతమైన కల అని పేర్కొన్నారు. రాజమండ్రిలో దేవీ నవరాత్రుల సమయంలో పద్య నాటకాన్ని ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తారన్నారు. తోలుబొమ్మలాట, జానపద కళారూపాలు ఎన్నో రాష్ట్రంలో ఉన్నయని.. వాటన్నిటినీ బతికించుకోవాలని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వంలోనే కళాకారులకు గుర్తింపు సాధ్యమన్నారు. సురేష్ గోపి అద్భుతమైన నటుడని.. అంతేకాకుండా ఆయన కేంద్ర మంత్రి కావడం మన అదృష్టమన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లాంటి వ్యక్తులు రాష్ట్రంలో ఉండబట్టే కళలు ఇంకా అంతరించిపోకుండా ఉన్నాయన్నారు. టూరిజనుని కూడా సమగ్రంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.

కర్ణాటక సంగీతాన్ని కృష్ణవేణి సంగీత నీరాజనం ద్వారా ప్రజలకు తెలియపరచడం చాలా సంతోషంగా ఉందని కేంద్రమంత్రి, నటుడు సురేష్ గోపి అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు అభినందనలు తెలియజేశారు. "విజయవాడకు రావడం నా సొంత ఇంటికి వచ్చినట్టు ఉంది. నన్ను ఒక కళాకారుడుగా, నటుడుగా ఆంధ్ర ప్రజలు ఎప్పుడు స్వాగతిస్తున్నారు. కర్ణాటక సంగీతాన్ని విజయవాడ నగర వాసులకు పరిచయం చేయడం చాలా సంతోషంగా ఉంది. అన్నమచార్య, త్యాగరాజు, రామదాసులాంటి వ్యక్తులు ఈ గడ్డమీద పుట్టారు. అహోబిలం, కేరళ, మైసూర్ కూడా సంగీత నీరాజనం లాంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహిస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జానపద కళలకు, ఇండియన్ కల్చర్‌కు, సంస్కృతి సాంప్రదాయాలు పెద్దపీఠం వేశారు" అని తెలిపారు.

# 420 హామీలిచ్చి నెరవేర్చకుండా కాంగ్రెస్ “ 420 “ పార్టీ గా మారింది

**ప్రజా పాలన అంటే 6గ్యారెంటీలు, హామీలు అమలు చేయకపోవడమేనా..?**

**కాంగ్రెస్ ఏడాదిపాలనలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది**

**ప్రజా వ్యతిరేకత కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్ విజయోత్సవాల పేరిట డ్రామాలు చేస్తుంది**

**చొప్పదండి పోరుబాట సభలోబిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



**తొలి సమయం, చొప్పదండి, డిసెంబర్ 06**

రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలిచ్చిందని, ఏడాదైనా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలమై కాంగ్రెస్ “ 420 “ పార్టీగా నిలిచిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఘాటుగా విమర్శించారు. బిజెపి పోరుబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున చొప్పదండి పట్టణంలో భారీ వాహన ర్యాలీ, సభ జరిగింది. . ఇట్టి కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ ఏడాది ప్రజాపాలన ఫెయిలయిందన్నారు. ప్రజా పాలన అంటే కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలు, హామీలు , 6 గ్యారంటీలు అమలు చేయకపోవడమేనా అని ప్రశ్నించారు. ఏడాదిలో కాంగ్రెస్ ఏం సాధించిందేమిలేదని, అయినా డొల్ల ప్రచారంచేసుకుంటుందని ,విజయోత్సవాలు సంబరాలు చేసుకోవడానికి సిగ్గుండాలన్నారు. కాంగ్రెస్ సర్కార్ విజయోత్సవ సంబరాలు ప్రజాధనం దుర్వినియోగం చేసినందుకా..? 80వేల కోట్లు అప్పులు తెచ్చినందుకా..? 6 గ్యారెంటీల పేరుతో మోసం చేసినందుకా! ఆడబిడ్డలకురూ .2500 ఇచ్చినందుకా..? నిరుద్యోగులకు భృతి 4016 ఇచ్చినందుగా .? రైతు భరోసా ఎగ్గొట్టినందుకా..? రైతులందరికీ రుణ మాఫీ చేసినందుకా..? పేదలకు ఇళ్ల స్థలాలు .. గృహ నిర్మాణానికి ఐదు లక్షలు ఇచ్చినందుకా..? ఇవన్నీ కాంగ్రెస్ ఇచ్చిన హామీలే... ఇవన్నీ నెరవేర్చామని సంబరాలు చేసుకుంటుందో సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ కోకోల్లల హామీల్లో ఏ వర్గాన్ని ఆదుకున్నదో ముందు సమాధానం చెప్పి విజయోత్సవ వేడుకలు చేసుకుంటే బాగుంటుందని ఎద్దేవా చేశారు. అధికారం కట్టబెట్టినందుకు ప్రజానీకాన్ని ఏడిపిస్తున్నారని, అందలమెక్కి.. రాష్ట్రాన్ని ఆగం చేస్తుండ్రని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారన్నారు.కాంగ్రెస్ అధికారం కోసం ప్రజలను మోసం చేసి గద్దెనెక్కారని, 6 గ్యారెంటీలు, 420 హామీలిచ్చి ఏ ఒక్కటి అమలు చేయకుండా ఏడాది కాలం వెల్లదీసి గొప్పలు చెప్పుకోవడానికి మళ్లీ ప్రజాధనాన్ని దుర్వినియం చేస్తూ వేడుకలు చేసుకోవడం సిగ్గు చేటన్నారు. ఎన్నికల్లో గెలుపు ఆరాటం తప్ప మరో ఆలోచన లేకుండా నోటికొచ్చిన హామీ లిచ్చారని, వాటిని నెరవేర్చలేక నేడు కాంగ్రెస్ కుంటిసాకులు చెబుతుందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిందని తెలిసి కూడా , రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై అవగాహన ఉండి కూడా ఇష్టారాజ్యంగా అడ్డగోలుగా హామీలిచ్చారని, 100 రోజుల్లో ఆరు గ్యారెంటీల హామీని అమలు చేస్తామని ఏడాదైనా ఏ ఒక్క గ్యారంటీని సక్రమంగా పూర్తి చేయకుండా, మళ్లీ తామేదో చేసినట్లు సంబురాలంటూ ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారని మండిపడ్డారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఒక్క వర్గానికి కూడా న్యాయం చేయలేకపోయిందని ఆరోపించారు. ముఖ్యంగా రైతులకు రైతు భరోసా రూ .7500 ల ను ఎగ్గొట్టిందన్నారు. మహిళలకు నెలకు రూ .2500 ఇస్తామని చెప్పి నేడు ఆ విషయంపై ఊసే ఎత్తడం లేదన్నారు. ఇక విద్యార్థినిలకు, యువతులకు స్కూటీలు ఇస్తామని ఆశ చూపి ఓట్లు దండుకొని ఇప్పుడు ఆ మాట గుర్తు లేనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రూ.500 గ్యాస్ ఇస్తున్నామని చెబుతున్న కాంగ్రెస్ ఎంతమందికి ఇస్తుందో చెప్పాలన్నారు. ఉచిత కరెంటు, గ్యాస్ కోసం ఆడబిడ్డలు సంబంధిత కార్యాలయాల చుట్టు తిరుగుతున్నారని చెప్పారు. ఇక నిరుద్యోగ యువత కోసం నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పిమోసం చేశారన్నారు. వృద్ధాప్య ,ఒంటరి మహిళా, వికలాంగుల పింఛన్లను పెంచుతామని మోసం చేసిందన్నారు. అలాగే రైతులను నిలువునా మోసం చేసిందన్నారు. రైతు భరోసా ఇవ్వకుండా మోసం చేయడంతో పాటు రూ. 2లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి.. కొంతమందికే రుణమాఫీ చేసిందన్నారు. రుణమాఫీ కాలేదని రైతులు బ్యాంకుల చుట్టు తిరుగుతున్నారన్నారు. ఎన్నికల ప్రచారంలో అన్ని రకాల వడ్లకు రూ.500 బోనస్ అని చెప్పి.. అధికారంలోకి వచ్చాక సన్నాలకే బోనస్ అంటూ రైతాంగాన్ని మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రజల తరఫున ప్రభుత్వాన్ని బిజెపి ప్రశ్నిస్తూనే ఉంటుందన్నారు. కాంగ్రెస్ నయ వంచన పాలన, మోసంపై ప్రజలు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారని, ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ పెర్కొ శ్రావణ్ కుమార్,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి భక్తుల లక్ష్మీనారాయణ,తాళ్లపల్లి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ యాదవ్,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కార్యదర్శులు చేపూరి సత్యం, కోశాధికారి వైద్య రామానుజన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి,, జిల్లా ప్రధాన కార్యదర్శి శశిధర్ రెడ్డి,దళిత మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వినయ్ సాగర్, మల్యాల చొప్పదండి కౌన్సిలర్లు శ్రావణ్, మండల అధ్యక్షులు బత్తిని ప్రశాంత్,సుదర్శన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, స్కూల్ అశోక్, వివిధ మోర్చాల అధ్యక్షులు జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సీఎం కప్ ను విజయవంతం చేయాలి

**- రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలి - కార్మెల్ స్కూల్ లో మైదానాన్ని పరిశీలించిన అబ్జర్వర్, ఎంపీడీవో విజయ్ కుమార్**




**తొలి సమయం ఎల్కతుర్తి, డిసెంబర్ 06**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్న సీఎం కప్ ను విజయవంతం చేయాలని ఎలుకతుర్తి ఎంపీడీవో, సీఎం కప్ మండల ఇంచార్జ్ ఎన్. విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఈ పోటీలను మూడు దశలుగా నిర్వహిస్తున్నారని తెలిపారు. మొదటి దశలో గ్రామస్థాయిలో ఆరు గేమ్ లు అనగా వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో, అథ్లెటిక్స్, ఫుట్ బాల్, యోగా క్రీడాంశంలో పోటీలు కం సెలక్షన్స్ ఈనెల 7, 8 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే మండల స్థాయి పోటీలు 10, 11 వ తేదీలలో నిర్వహిస్తామని చెప్పారు. ఆ తర్వాత ఈనెల 16 నుంచి 21 తేదీ వరకు జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మొత్తం 36 క్రీడాంశంలో జిల్లాస్థాయిలో పోటీలు కం సెలక్షన్ నిర్వహించి రాష్ట్రస్థాయి జట్లను ఎంపిక చేస్తామని వివరించారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారుల వివరాలు సీఎం కప్ వెబ్ సైట్లో నమోదు చేసుకోవాలని తెలిపారు. క్రీడాకారుల ఈ పోటీలను విజయవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ, మండల స్థాయి కమిటీలు వేశామని చెప్పారు. నేటి నుంచి జరిగే గ్రామస్థాయి పోటీల్లో ప్రతి ఒక్కరు పాల్గొని తమ ప్రతిభ చాటాలని చెప్పారు. ఇందులో ప్రతిభ చూపిన క్రీడాకారులను మండల స్థాయికి ఎంపిక చేస్తామని వివరించారు. ఈనెల 10, 11 తేదీల్లో ఎల్కతుర్తి లోని కార్మెల్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. అనంతరం ఎంఈఓ సిహెచ్. సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఔత్సాయిక క్రీడాకాలను వెలుగులో తీసుకోవచ్చేందుకు శని, ఆదివారంలో గ్రామస్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామస్థాయిలో విలేజ్ పంచాయతీ సెక్రెటరీ, పాఠశాల హెచ్ఎం సంయుక్త ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పోటీలు పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం నేటి నుంచి ఎలకతుర్తిలోని కార్మెల్ పాఠశాలలో జరిగే గ్రామస్థాయి పోటీల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ అబ్జర్వర్ పెరుమాండ్ల వెంకట్, పంచాయతీ సెక్రెటరీ శ్రీను, పీఈటీ లు రాముడు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి


**తొలి సమయం, సంగారెడ్డి డిసెంబర్ 06**

హత్నూర మండలం ముచ్చర్ల గ్రామం లో డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నర్సాపూర్ అధ్యక్షులు మీనంపల్లి శ్రీశైలం మాట్లాడుతూ. భారత రాజ్యాంగ శిల్పి మాత్రమే కాదు, అనేక కోణాల్లో సమాజాన్ని మార్చిన మానవతావాది. ఆయన చేసిన పోరాటం కేవలం రాజకీయానికి మాత్రమే పరిమితం కాలేదు, అదొక సుదీర్ఘజీవన యాత్ర, తన జీవితాన్ని సమాజానికి అంకితం చేసిన యజ్ఞం ఆ మహనీయునిది.సామాన్యులను బానిసలుగా చేసి రాజ్యాలు ఏర్పరచుకొని అనేకులు ఛత్రపతులయ్యారని చరిత్ర చెబుతోంది

కానీ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆ చరిత్రకు భినంగా మానవత్వం, కరుణ, మైత్రి అనే అస్త్రాలు వాడి బానిసల్ని మనుష్యులను చేసి మహానుభావుడు అయ్యాడు, నవభారత నిర్మాణం చేసి యుగ పురుషుడయ్యాడు.గొప్ప విద్య, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ లో పి. హ్. డి చేసి కూడా, కొలంబియా, కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయాల్లో చదివినా, తన స్వదేశంలో మాత్రం గుక్కెడు మంచినీళ్లు చేతికి ఇచ్చే మనిషిలేని అమానవీయ సంకృతి. అంటరానితనం అనే పెనుభూతం వల్ల కనీస హక్కులు లేకుండా అపమానితుడుగా, అవహేళనకు, చిదరింపులకు బలి కావడం ఎంత కష్టమైన అనుభూతో మనం ఊహించగలమా? ఆ కష్టాలను ఆయన ఒంటరిగా భరించి, తన ఆవేదనను ఆత్మవిశ్వాసంగా మార్చుకున్నాడు.ఈ దేశంలో కులవాదులకు, నిమ్నవర్గాలకు మధ్య వంతేన నిర్మించ జుసాడు. అంటారానివారు అనే నింద ఇటు వైపు అమానవీయులు అనే నింద అటు వైపు లేకుండా బ్రిడ్జికట్టి ఈ కులవాదులు కట్టుకున్న కుచిత గోడలు బద్దలు కొట్టాడు అంబెద్కర్.ఆయన తన జీవితాన్ని ఎన్నడూ నిందించలేదు ఏనాడు కోపంతో రగిలిపోలేదు. అసమానతల కంచెలను కూల్చడానికి, పేదల కోసం ఓ నూతన మార్గాన్ని సృష్టించాడు. బుద్ధుడు, అశోకుడు, మహాత్మ పూలే, కబీర్ దాస్ తార్కిక ఆలోచనల నుండి “నేను హిందువుగా పుట్టాను, కానీ హిందువుగా చావను” అనే ఆయన మాటలు మనందరికీ స్ఫూర్తి కల్పించాలి. ఆ వాక్యం ద్వేషానికి దిక్సుచికాదు, విముక్తికిమార్గం. కరుణ, మైత్రి, ప్రేమ, సోదరభావం వైపు వెలుగు మార్గం చూపించాడు అంబెద్కర్. అని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు. సమీర్. వడ్డే ఆంజనేయులు. నవీన్. రాకేష్. దిలీప్. గణేష్ మరియు తదితరులు పాల్గొన్నారు



# కోలాట ప్రదర్శనకు సీఐ, ఎస్సైలకు ఆహ్వానం




**తొలి సమయం, ఎల్కతుర్తి, డిసెంబర్ 06**

అధ్యాత్మిక రంగంలో ప్రపంచ రికార్డు నమోదు కోసం కొప్పూర్ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో ఈనెల 22న హనుమాన్ చాలీసా మహా బృందం కోలాట ప్రదర్శన నిర్వహిస్తున్నది. మహిళా మనులతో కోలాట ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నది. పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ చైర్మన్ కాసం రమేషుప్తా, తేజశ్రీ డ్యాన్స్ అకాడమి నిర్వాహకురాలు శ్వేత ఆధ్వర్యంలో మహాబృందం కోలాట ప్రదర్శన హనుమాన్ చాలీసా జరగనున్నది. ఈ కార్యక్రమానికి రావాలని ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ఎస్సై గోదరి రాజ్ కుమార్ లను ఆలయ చైర్మన్ కాసం రమేష్ గుప్తా, నిర్వాహకురాలు శ్వేతలు శుక్రవారం ఆహ్వానించారు.

# ప్రభుత్వ భూముల అన్యాక్రాంతంపై విచారణ సజావుగా జరగాలి

**చేతులు మారిన ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలి**

**సంబంధించిన అధికారులను సర్వీస్‌ల నుండి శాశ్వతంగా రిమూవ్ చేయాలి**

**ఎన్ హెచ్ ఆర్ సి మెదక్ జిల్లా అధ్యక్షులు ముల్కల సాయిప్రసాద్ యాదవ్**



**తొలి సమయం మెదక్ టౌన్, డిసెంబర్ 06**

గత ప్రభుత్వ హాయంలో ధరణి పోర్టల్ ఏర్పాటు చేసిన తర్వాత కొందరు రెవెన్యూ అధికారులు, కొంతమంది ఉన్నతాధికారులు చట్ట విరుద్ధంగా ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులకు, ఇతర సంస్థలకు అప్పగించడం వల్ల సుమారు 60 వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయ్యాయని, వీటిపై ప్రభుత్వం విచారణ జరిపి తిరిగి స్వాధీనం చేసుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) మెదక్ జిల్లా అధ్యక్షులు ములకలపల్లి సాయిప్రసాద్ యాదవ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మెదక్ పట్టణంలో జరిగిన ముఖ్య సమావేశంలో మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా గోపనపల్లి పరిధిలో సర్వేనెంబర్ 124 /10 లో 50 ఎకరాలు, బేగంపేటలోని సర్వే నెంబరు 63లో 42 ఎకరాలు, సర్వే నెంబర్ 36, 37 లో 600 ఎకరాలు, హాఫీజ్ పేట సర్వేనెంబర్ 80లో 20 ఎకరాలు, మోఖిలా దగ్గర సర్వేనెంబర్ 555 లో 150 ఎకరాలు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్పల్లి మండలం ఎల్లమ్మబండ సర్వేనెంబర్ 57 లో 92 ఎకరాలు చట్ట విరుద్ధంగా ఇతర వ్యక్తులు విక్రయించారని ఆయన అన్నారు. ఈ విషయం చాలా పత్రికలు కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాయని తెలిపారు. ఈ అంశంలో సంబంధం ఉన్న అధికారులను ముందుగా ఉద్యోగాల నుంచి తప్పించి కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించి దోషులైన అధికారులను శాశ్వతంగా ఉద్యోగాల నుంచి తొలగించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని, ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి గారిని కోరారు. ఎంతో విలువైన ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం పై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అక్రమంగా పట్టాలు జారీ చేసిన వాటిని రద్దు పరచి ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ భూముల అన్యకాంతం పై జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సార్ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక రిపోర్టును రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు బబ్బూరి వెంకటేష్, పోగుల రాధాకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి పొలాస ఆంజనేయులు, జిల్లా ప్రచార కార్యదర్శులు దామోదర్, దత్తాత్రేయ, సంయుక్త కార్యదర్శులు వారాల శ్రీకాంత్, పట్లూరి రామ్ నరేష్, జిల్లా అధికార ప్రతినిధి కొండూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

**మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి 2లక్షల చెక్కును అందించిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్**

**తొలి సమయం భీమదేవరపల్లి, డిసెంబర్ 06**



బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు శ్రీరామరక్షగా పార్టీ వెన్నంటే ఉండి, అన్ని విధాల సహాయకారాలు అందించడంతోపాటు, వారి బాగోగులు చూసుకునేందుకు, ఇన్సూరెన్స్ ద్వారా కార్యకర్తల జీవితానికి అభయం కల్పించిన ఘనత బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ కె దక్కుతుందని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. భీమదేవరపల్లి మండలం వంగర గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త భునాద్రి లక్ష్మి ప్రమాదవశాత్తు మరణించగా, బీఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా వచ్చిన రెండు లక్షల రూపాయల చెక్కును సతీష్ కుమార్, మృతురాలి కుటుంబ సభ్యుడైన వెంకటస్వామికి చెక్కును శుక్రవారం వంగరలో అందజేశారు. హన్మకొండ జిల్లా పరిషత్ ఛైర్మెన్ డాక్టర్ మారేపల్లి సుదీర్ కుమార్ తోపాటు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# పోలీసులకు చిక్కిన ఎస్.బి.ఐ బ్యాంక్ దోపిడి దొంగల ముఠా సభ్యులు



**తొలి సమయం వరంగల్, డిసెంబర్ 06**

గత నెల 18వ తేది అర్ధరాత్రి రాయపర్తి మండల కేంద్రంలోని ఎస్.బి.ఐ బ్యాంక్‌లో దోపిడికీ పాల్పడిన ఉత్తరప్రదేశ్, మహరాష్ట్రకు చెందిన ఏడుగురు సభ్యుల ముఠాలోని ముగ్గురు దొంగలను వరంగల్ పోలీసులు అరెస్టు చేయగా, ప్రధాన నిందితుడితో సహా మరో నలుగురు నిందితులు ప్రస్తుతం పరారీలో వున్నారు. పోలీసులకు పట్టుబడిన నిందితుల నుండి పోలీసులు సుమారు ఒక కోటి ఎనబ్కె లక్షల నాలగువేల రూపాయల విలువ గల రెండు 2కిలోల 520 గ్రాముల బంగారు అభరణాలు, ఒక కారు, పదివేల రూపాయల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ప్రస్తుతం పోలీసులు అరెస్టు చేసిన వారిలో 1. అర్షాద్ అన్సారీ, తండ్రి పేరు అన్సారీ అహ్మద్, వయస్సు 34, షేహవాజ్‌పూర్, బుదాన్ తాలుకా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం. 2. షాఖీర్‌ఖాన్ అలియాస్ బోలెఖాన్, తండ్రి పేరు నవాబ్ ఖాన్, వయస్సు 28, బుదాన్ తాలుకా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం. 3. హిమాన్షు బిగాం చండ్ జాన్వర్, తండ్రిపేరు బిగాం చంద్, వయస్సు 30, మోటల గ్రామం, తాలుకా, బుల్డనా జిల్లా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు కాగా. ప్రస్తుతం పరారీలో వున్న నిందితుల వివరాలు: మహమ్మద్ నవాబ్ హసన్, తండ్రి పేరు జకీర్ అలీ, వయస్సు 39, కక్రలా గ్రామం, బదౌన్ జిల్లా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం. 2. అక్షయ్ గజానన్ అంబోర్, తండ్రి పేరు గజానన్, వయస్సు 24, సైగావ్ గ్రామం, చికిల్లి తాలుకా, మహరాష్ట్ర. 3. సాగర్ భాస్కర్ గోర్, తండ్రి భాస్కర్ గోర్, వయస్సు 32, పున్కె మోటాల గ్రామం, బుల్డానా జిల్లా, మహరాష్ట్ర. 4.సాజిద్ ఖాన్, తండ్రిపేరు జకీర్ అలీ ఖాన్, వయస్సు 35, కక్రలా గ్రామం, బదాయు జిల్లా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన గుర్తించబడ్డారు.ఈ అరెస్టు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ వివరాలను వెల్లడిస్తూ ప్రస్తుతం పోలీసులు అరెస్టు చేసిన ముగ్గురు నిందితులతో పాటు, పరారీలో మరో నలుగురు నిందితులు ఏడుగురు సభ్యులు ముఠా ఏర్పాడ్డారు. పరారీలో వున్న ప్రధాన నిందితుడు మహమ్మద్ నవాబ్ హసన్ కొద్ది రోజుల కిందిత ఉత్తరప్రదేశ్ నుండి వచ్చి రాష్ట్రంలో మారుమూల ప్రాంతాల్లో వుందే బ్యాంక్‌లు, బ్యాంక్ భద్రత ఏర్పాట్లపై రెక్కీ నిర్వహించాడు. అనంతరం నిందితుడు ఉత్తర ప్రదేశ్, మహరాష్ట్రలకు చెందిన మిగితా నిందితుల కలిసి హైదరాబాద్‌కు చేరుకున్నారు. వ్యాపారం ముసుగులో ఒక ఇంటిని అద్దెకు తీసుకున్నారు. ఈ ముఠా ముందుగా గుగూల్ ద్వారా మారూమూల ప్రాంతాల్లోని బ్యాంకుల సమాచారాన్ని సేకరించడం జరిగింది. సేకరించిన సమచారంలో నిందితులు వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో ఎస్.బి.ఐ బ్యాంక్ చోరీ అనువైనదిగా గుర్తించి ఈ బ్యాంక్‌లో చోరీ చేసేందుకు ఈ ముఠా సిద్దపడ్డారు. ఈ చోరీలో భాగంగా నవంబర్ 18తేది అర్ధరాత్రి తెలవారితే 19 తారీకున నిందితులు హైదరాబాద్ నుండి నిందితుల్లో ఒకడ్కెన హిమాష్ను డ్రైవింగ్ చేస్తున్న ఒక కారులో రాయపర్తి గ్రామ శివారు ప్రాంతాని చేరుకున్నారు. అనంతరం కారును తిరిగి తెల్లవారుజామున నాలుగు గంటలకు రమ్మని కారుని వెనక్కి తిప్పి పంపారు. అనంతరం మిగితా అరుగురు నిందితులో పంట పోలాల ద్వారా నిందితులు రాయపర్తి కేంద్రంలోని ఎస్.బి.ఐ బ్యాంక్ దక్షిణ భాగానికి రాత్రి 11 గంటలకు చేరుకోని అక్కడ వున్న కిటీకిని నిందితులు తోలగించి బ్యాంక్ లోనికి చోబడిన ఈ ముఠా సభ్యులు ముందుగా బ్యాంక్ సెక్యూరీటీ అలారంతో పాటు, సిసి కెమెరాల వైర్లను నిందితులు కట్ చేసి ఇద్దరు నిందితులను తొలగించిన కిటీకి వద్ద కాపలగా వుంచి ప్రధాన నిందితుడితో సహ మరో నలుగురు నిందితులు బ్యాంక్ స్ట్రాంగ్ రూం తాళాలు పగులగొట్టి, స్ట్రాంగ్ రూంలో వున్న మూడు లాకర్లను ఈ ముఠా తమ వెంట తెచ్చుకున్న గ్యాస్ కట్టర్లను వినియోగించి లాకర్లను కట్ చేసి అందులోవున్న సూమారు 13కోట్ల 61లక్షల రూపాయల విలువ గల బంగారు అభరణాలను వారి వెంట తెచ్చుకున్న సంచుల్లో వేసుకోని వారి వెంట తెచ్చుకున్న గ్యాస్ సిలిండర్ ఇతర స్వామగ్రిని బ్యాంక్‌లో వదిలి వేయడంతో పాటు అక్కడి నుండి వెళ్ళే ముందుగా సిసి కెమెరాల సంబంధించిన డివిఆర్‌ను ఈ ముఠా ఎత్తికెళ్లారు.చోరీ అనంతరం నిందితులు వచ్చిన కారులో తిరిగి హైదరాబాద్ కిరాయి తీసుకున్న ఇంటికి చేరుకోని నిందితులు చోరీ సోత్తును ఏడు సమాన వాటాలు పంచుకున్నారు. నవంబర్ 19వ తేదిన నిందితులు మూడు బృందాలు వీడిపోయిన మహరాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌కు తిరిగివెళ్ళిపోయారు.






ఈ భారీ చోరీపై అప్రమత్తమైన వరంగల్ కమిషనరేట్ పోలీసులు వరంగల్ పోలీస్ కమిషనర్ అదేశాల మేరకు వెస్ట్‌జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ నేతృత్వంలకో వర్ధన్నపేట ఏసిపి నర్సయ్య, సిసిఎస్ ఏసిపి భోజరాజు, నర్సంపేట ఏసిపి కిరణ్‌కుమార్‌ల అధ్వర్యంలో పదిపైగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోని నిందితుల పట్టుకోవడ కోసం ఈ ప్రత్యేక పోలీస్ బృందాలు దేశంలో వివిధ ప్రాంతాల్లో నిఘా పెట్టి నిందితుల కదలికలపై ఎప్పటికప్పుడు సమచారాన్ని సేకరించి ముగ్గురు నిందితులను గుర్తించి వారిని అరెస్టు వారి నుండి చోరీ సోత్తున స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ భారీ చోరీని అతి స్వల్పకాలంలో చేధించడంతో పాటు చోరీ సోత్తును స్వాధీనం చేసుకోవడం ప్రతిభ కనబరిచిన వెస్ట్‌జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్, ఏసిపిలు నర్సయ్య,భోజరాజు,కిరణ్‌కుమార్, ఆత్మకూర్ ,రఘునాథ్‌పల్లి, సిసిఎస్, వర్ధన్నపేట, పాలకుర్తి, నర్మెట్ట, టాస్క్‌ఫోర్స్, పోలీస్ కంట్రోల్ రూంకు చెందిన ఇన్‌స్పెక్టర్లు సంతోష్, శ్రీనివాసరెడ్డి,బాలాజీ వరప్రసాద్, శివకుమార్,రఘుపతి రెడ్డి, శ్రీనివాస్‌రావు,మహెందర్ రెడ్డి, అబ్బయ్య, పవన్‌కుమార్, విశ్వేశ్వర్, ఏఏఓ సల్మాన్‌పాషాతో పాటు ఎస్.ఐలు, ఇతర దర్యాప్తు పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

# సంక్రాంతికి సన్నబియ్యం ఇచ్చేనా?



**తొలి సమయం హైదరాబాద్:** తెలంగాణలో సన్నబియ్య ఆశలు సన్నగిల్లినట్టేనా? సంక్రాంతి నుంచి రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తామంటూ సీఎం రేవంత్‌రెడ్డితో పాటు పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పలు సందర్భాల్లో ప్రకటించారు. కానీ ప్రకటనలకు అనుగుణంగా పని మాత్రం కావడం లేదని సమాచారం. సన్నబియ్యం పంపిణీకి పౌరసరఫరాలశాఖ కనీస చర్యలు కూడా ప్రారంభించలేదని తెలుస్తున్నది. మంత్రులు ఇచ్చిన హామీ ప్రకారం సన్న బియ్యం పంపిణీకి మరో నెల రోజుల సమయం మాత్రమే మిగిలి ఉంది. కానీ ఇప్పటివరకు సన్న బియ్యం అస్సలే సేకరించలేదు. మరో ఆరు నెలలకు అవసరమైన దొడ్డు బియ్యం సేకరణ కోసం అధికారులు మిల్లర్లకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఇప్పట్లో సన్న బియ్యం పంపిణీ లేనట్లేనా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. న్న బియ్యం పంపిణీపై ప్రభుత్వ పెద్దల ఆలోచన బెడిసికొట్టిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతు న్నాయి. సన్న ధాన్యానికి బోన స్ ఇస్తున్నందున అధిక విస్తీర్ణంలో సన్నాలు సాగవుతాయని, వాటి ద్వారా సన్న బియ్యం ఇవ్వొచ్చని ఆలోచించినట్టు తెలుస్తున్నది. ఇందుకు విరుద్ధంగా పౌరసరఫరాల సంస్థకు సన్నాలు రాకపోవడంపై అధికారుల్లో అంతర్మథనం మొదలైంది. వాస్తవానికి సన్న బియ్యం పంపిణీకి ఏటా 24లక్షల టన్నుల బి య్యం, 36లక్షల టన్నుల ధాన్యం అవసరం. కానీ ఇప్పటివరకు సివిల్ సైప్లై సంస్థ 10 లక్షల టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేసింది. ఇంకో 5లక్షల టన్నులు రావొచ్చని అంచనా వేస్తున్నారు. ఈ లెక్కన మరో 20 లక్షల టన్నుల ధాన్యం తక్కువ పడుతున్నది. ఇంత భారీస్థాయిలో సన్న బియ్యాన్ని బయట కొనుగోలు చేసి పంపిణీ చేస్తే సివిల్ సైప్లైపై భారీ ఆర్థిక భారం పడుతుంది. ఈ నేపథ్యంలో రేషన్‌లో సన్న బియ్యం పంపిణీ వాయిదా వేసినట్టు తెలుస్తోంది.

## అరెస్టులతో భయపడా : పాడి కౌశిక్‌రెడ్డి

**తొలి సమయం హైదరాబాద్, డిసెంబర్ 6:** ఇలాంటి అరెస్టులకు భయపడేది లేదని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డిఅన్నారు. అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాని చెప్పారు. ఊపిరి ఉన్నంత వరకు హుజూరాబాద్ ప్రజల కోసం ప్రశ్నిస్తానన్నారు. ప్రజల ఇచ్చిన ఆరు గ్యారంటీల కోసం ప్రశ్నిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. గురువారం ఉదయం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అర్ధరాత్రి జడ్జి బెయిల్ మంజూరు చేసిన అనంతరం అయన మీడియాతో మాట్లాడారు. గురువారం ఉదయం 10 గంటల ప్రాంతంలో కౌశిక్‌రెడ్డిని కొండాపూర్‌లోని తన నివాసంలో జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే నోటీసులు ఇచ్చి వదిలిపెట్టేందుకు అవకాశాలున్నా రాత్రి పొద్దుపోయే దాకా పీఎస్‌లోనే నిర్బంధించారు. రాత్రి 10.30 గంటలు దాటిన తర్వాత వైద్య పరీక్షలు నిర్వహించి అర్ధరాత్రి కొత్తపేటలోని న్యాయమూర్తి ఇంట్లో హాజరుపరిచారు. వాదనలు విన్న జడ్జి.. రిమాండ్‌ను తిరస్కరించారు. రూ.5 వేలు జరిమాన, ఇద్దరి పూచీకత్తుతో కౌశిక్‌కు బెయిల్ మంజూరు చేశారు.

## పోలవరం ప్రాజెక్టుపై ఒడిశా అసెంబ్లీలో చర్చ

**అమరావతి,డిసెంబర్ 6:** ఏపీలో నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టుపై ఒడిశా అసెంబ్లీలో చర్చ జరిగింది. ఈ శీతాకాల సమావేశాల్లో ఈ అంశం ఆ రాష్ట్ర అసెంబ్లీని వేడెక్కిస్తోంది. ప్రతిపక్ష నేత నవీన్ పట్నాయక్ ఏమన్నారంటే.. " రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం ఎప్పుడూ పోరాడింది. భవిష్యత్తులో కూడా మేము ఈ పోరాటం కొనసాగిస్తాం ఒడిశాలో అధికార పక్షంగా బీజేపీ ఉండటం.. ఏపీలోని కూటమి ప్రభుత్వంలో బీజేపీ ఉండటంతో.. ఒడిశాలో పాలక పక్షం.. పోలవరం అంశంపై గట్టిగా ఏపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించలేని పరిస్థితి ఉంది. ఏపీ ప్రభుత్వంలో కీలక పార్టీగా ఉన్న టీడీపీ అవసరం కేంద్రంలో బీజేపీకి బాగా ఉంది. దాంతో.. కేంద్రం పోలవరం ప్రాజెక్టుకి అనుకూలంగా ఉంది. ఈ పరిస్థితులను ప్రతిపక్ష బీజేడీ క్యాష్ చేసుకొని.. అసెంబ్లీని వేడెక్కిస్తోంది. ఈ పరిస్థితుల్లో స్పీకర్.. అసెంబ్లీని సాయంత్రం 4 గంటల వరకూ వాయిదా వేశారు. ఈ మధ్య బీజేడీకి చెందిన నేతలు, కొంతమంది పర్యావరణ, గిరిజన వ్యవహారాల శాఖ ఉన్నతాధికారులు కలిసి.. ఒక బృందంగా ఢిల్లీకి వెళ్లారు. పోలవరం ప్రాజెక్టుపై అభ్యంతరాలను కేంద్రానికి తెలిపారు. పోలవరం ప్రాజెక్టును నిర్మిస్తే, ఒడిశాలోని మల్కాన్‌గిరి జిల్లాపై తీవ్ర ప్రభావం పడుతుందనీ, గిరిజనులు నివసించే చాలా ప్రాంతాలకు ముంపు ప్రమాదం ఏర్పడి, వారిని అక్కడి నుంచి వేరే ప్రాంతాలకు తరలించాల్సి వస్తుందని ఆ బృందం తెలిపింది. అంతే కాదు ఈ బృందం కేంద్ర జలశక్తి మంత్రి సీ ఆర్ పాటిల్‌ని కూడా కలిసి.. ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని కోరింది. పోలవరం బ్యాక్ వాటర్ ప్రభావం.. ముంపు ప్రాంతాలపై ఎలా ఉంటుందో మరోసారి అధ్యయనం చెయ్యాలని కోరింది. కేంద్ర ప్రభుత్వం పోలవరం నిర్మాణానికి అనుకూలంగా ఉంది. తెలుగు రాష్ట్రాల విభజన చట్టం ప్రకారం.. పోలవరం నిర్మాణాన్ని పూర్తి చెయ్యాల్సిన బాధ్యత కేంద్రానిదే. అయితే 2014లో ఈ బాధ్యతను అప్పటి టీడీపీ ప్రభుత్వం తీసుకుంది. ఆ తర్వాత వైసీపీ అధికారంలోకి వచ్చాక, ఈ ప్రాజెక్టుపై పెద్దగా కదలిక లేదు. కేంద్రం కూడా తేలిగ్గా తీసుకుంది. ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వం దీన్ని నిర్మించేందుకు ఆసక్తిగా ఉంది. కేంద్రం కూడా సహకరిస్తామంటోంది. అందుకే ఇప్పుడు బీజేడీ.. ఈ అంశాన్ని లేవనెత్తుతూ.. బలమైన ప్రతిపక్షంగా నిలిచేందుకు ప్రయత్నిస్తోంది. ఇది ఒడిశాలోని పాలక బీజేపీకి సమస్యగా మారుతోంది.

## హైదరాబాద్ ప్రజలకు భారీ షాక్..

### పెండింగ్ నల్లా కనెక్షన్ల బకాయిల వసూలుకు సన్నధం

**తొలి సమయం హైదరాబాద్, డిసెంబర్ 6:** హైదరాబాద్‌లో ఏళ్లుగా పెండింగ్‌లో ఉంటున్న నల్లా కనెక్షన్ల బకాయిలు వసూలు చేసేందుకు జలమండలి ఓటీఎస్ విధానం ప్రవేశపెట్టింది. దీని ద్వారా నల్లా బిల్లుల బకాయిలను ఎలాంటి ఆలస్య రుసుమూ, వడ్డీ లేకుండా చెల్లించే వీలుంది. తద్వారా ఇక బిల్లులు చెల్లించని వారు.. ఓటీఎస్ ఛాన్స్ వాడుకొని చెల్లించేసుకొని, బకాయిల బాధ లేకుండా చేసుకునే వీలు ఉంటుంది. మొదటగా దీనిని అక్టోబర్ 1 నుంచి 31, 2024 వరకు ప్రకటించి అమలు చేశారు. అయితే ప్రజల నుంచి ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేదు. దాంతో ప్రభుత్వం మరో నిర్ణయం తీసుకుంది. ఓటీఎస్ ప్రకటించిన అక్టోబర్ నెలలో దసరా, దీపావళి పండుగలు రావడం, సిటీ ప్రజలు స్వగ్రామాలకు వెళ్లడంతో బకాయిల చెల్లింపులు సరిగా సాగలేదు. దీంతో ఓటీఎస్ గడువును నవంబర్ 30 వరకు పొడిగించింది ప్రభుత్వం. అయినా ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేదు. 2020లో ఓటీఎస్ ద్వారా ప్రయోజనం పొందిన వారికి ఈ సారి అవకాశం లేకపోవడం ఒక కారణం అయితే.. ప్రజల్లో స్వతహాగానే బిల్లులు చెల్లించాలనే ఆసక్తి లేకపోవడం మరో కారణంగా కనిపిస్తోంది. హైదరాబాద్ జలమండలిలో పరిధిలో రూ.వేల కోట్ల బకాయిలు రావాల్సి ఉంది. అయితే 70,335 మంది బకాయిలు చెల్లించారు. వీరికి వడ్డీ, రుసుం రెండూ మాఫీ అయ్యాయి. నవంబర్ 30తో ఓటీఎస్ గడువు ముగిసింది. ఇప్పుడు మళ్లీ గడువు పొడిగించే ఉద్దేశంతో ప్రభుత్వం ఉన్నట్లు కనిపించట్లేదు. అందువల్ల నల్లా బిల్లుల బకాయిలు ఇంకా చెల్లించని వారు వెంటనే చెల్లించడం మంచిది. అలా కాదని మరింత ఆలస్యం చేస్తే, వడ్డీతోపాటూ పెనాల్టీ కూడా పెరిగిపోయే ప్రమాదం ఉంటుంది. ఎంత ఆలస్యం చేస్తే అంతలా భారం పెరుగుతుందని అధికారులు అంటున్నారు. అందువల్ల త్వరగా ఈ భారాన్ని దించుకోవాలని సూచిస్తున్నారు. ఒకవేళ ఈ విషయాన్ని తేలిగ్గా తీసుకుంటే, నల్ల కనెక్షన్స్ కూడా రద్దు చేసే ప్రమాదం ఉంటుందని హెచ్చరిస్తున్నారు.

# నాడు వారు...నేడు వీరు ..ప్రశ్నిస్తే ఎదురుదాడులు

**తొలి సమయం హైదరాబాద్,** రాజకీయ పార్టీలు అన్నీ ఒకేలా వ్యవహరిస్తాయి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఓ మాట? అధికారం రాగానే మరో మాట. ఇది వాటి సహజ స్వభావం. పార్లమెంట్ సమావేశాలు అందుకు ఉదాహరణ. పార్లమెంట్ ని స్తంభింపజేయడం ప్రజాస్వామ్య రూపమేనని ఒకప్పుడు వాదించిన బిజెపి నేతలు ఇప్పుడు అదే పని చేస్తున్న ప్రతిపక్షంపై మండిపడుతున్నారు. ప్రతిపక్షాల నిరసన పార్లమెంట్ 'హైజాకింగ్' అట. ఈ మాట స్వయంగా ప్రధాని అన్నారు. అప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన నిరసన ఇప్పుడు పార్లమెంటును హైజాక్ చేయడం ఎలా అవుతుందో బీజేపీ నేతలే చెప్పాలి. తన సొంత రాజకీయ సందేశాలు ఇవ్వడానికి బిజెపి నాయకులు పార్లమెంటును వేదికగా ఉపయోగించు కుంటున్నారు. బొగ్గు గనుల కేటాయింపు కుంభకోణంపై ప్రతిపక్ష బిజెపి సభ్యులు పార్లమెంట్ సమావేశాలను స్తంభింపజేయడాన్ని 2012 సెప్టెంబరులో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ తప్పుపట్టారు. దీనిపై బిజెపి సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి సుష్మా స్వరాజ్ స్పందిస్తూ పార్లమెంట్ సమావేశాలను సాగనీయకపోవడం కూడా ప్రజాస్వామ్య రూపమేనని బదులిచ్చారు. యుపిఎ-2 ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు వచ్చాయని, అందుకే సభలో ఆందోళన చేస్తున్నా మని ఆమె తెలిపారు. ఇది జరిగి ఓ సంవత్సరం గడిచింది. పార్లమెంటరీ నిబంధనలను ఉల్లంఘిం చారంటూ 20 మంది బిజెపి, తెలుగుదేశం సభ్యులను హౌస్ బులెటిన్‌లో ప్రస్తావించినందుకు బిజెపి ఎగువ సభలో నిరసన తెలిపి, ఆ తర్వాత వాకౌట్ చేసింది. దీనిని సీనియర్ నేత అరుణ్ జైట్లీ సమర్థించుకున్నారు. ఆందోళన చేసిన అధికార పక్ష సభ్యులను వదిలేసి కేవలం ప్రతిపక్ష సభ్యులను మాత్రమే శిక్షించారని ఆయన మండిపడ్డారు. ఘటనలు జరిగి దశాబ్ద కాలం అయింది. ఇప్పుడు పార్లమెంట్ లో స్థానాలు మారాయి. అటు వారు ఇటు, ఇటు వారు అటు అయ్యారు. ప్రధా ని నరేంద్ర మోడీ ఆనాటి పార్టీ నేతల మాటలు మరచిపోయారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కావడానికి ముందు ఆయన మాట్లాడుతూ పార్లమెంటులో ప్రతిపక్షాల నిరసన 'హైజాకిం గ్'కు ఓ రూపమని వ్యాఖ్యానించారు. 'ప్రజలు తిరస్కరించిన కొందరు వ్యక్తులు తమ రాజకీయ ప్రయోజనాల కోసం విచ్ఛిన్నకర ఎత్తుగడల ద్వారా పార్లమెంటుపై నియంత్రణకు నిరంతరం ప్రయ త్నిస్తున్నారు' అని విమర్శించారు. అప్పటి నుండి ఆయన మద్దతుదారులు, ఇతర బిజెపి నేతలు ఆయన మాటలను తరచూ వల్లె వేస్తూ పార్లమెంట్ కార్యకలాపాలను స్తంభింపజేయ డానికి ఏ రూపంలో ప్రయత్నించినప్పటికీ అది దేశాభివృద్ధిని అడ్డుకోవడానికి జరిపే కుట్రగానే భావించాలంటూ వితండవాదం మొదలు పెట్టారు. ఇక కార్పొరేట్ మీడియా కూడా ప్రధాని వ్యాఖ్యలను వెనకేసుకొచ్చింది. కొన్ని అంశాలపై చర్చ జరగాలన్న ప్రతిపక్ష సభ్యుల డిమాండ్ నుండి ప్రజల దృష్టిని మరలించేందుకు అది ప్రయత్నిస్తోంది కూడా. ప్రస్తుతం ప్రభుత్వ, ప్రతిపక్ష సభ్యుల మధ్య నెలకొన్న వివాదానికి అదానీ కేంద్ర బిందువయ్యారు. ఆయనపై మోసం, ముడుపు ల ఆరోపణలు మోపుతూ న్యూయార్క్ కోర్టులో ఛార్జిషీటు దాఖలైంది. కేంద్ర ప్రభుత్వానికి, అదానీ గ్రూపునకు మధ్య ఉన్న సంబంధాలపై కాంగ్రెస్‌తో పాటు అనేక ఇతర ప్రతిపక్ష పార్టీలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపై చట్టసభలో చర్చించాలని ఆ పార్టీలు కోరుతుంటే ప్రభుత్వం ససేమిరా అంటోంది. ఘర్షణలతో అట్టుడికిపోతున్న మణిపూర్‌పై కూడా చర్చించాల్సి ఉన్నదని ప్రతిపక్షాలు అడుగుతుంటే అందుకు కూడా ప్రభుత్వం అంగీకరించడం లేదు. దీంతో సభ నుండి వాకౌట్ చేయడమో లేదా సభను బహిష్కరించడమో తప్ప ప్రతిపక్షాలకు వేరే మార్గం లేకుండా పోతోంది. రూల్ 267 కింద ప్రతిపక్షాలు అసాధారణ రీతిలో నోటీసులు అందించారు. లిస్టింగ్ అయిన సభా కార్యక్రమాలను ఆపేసి, అత్యవసర అంశాలపై చర్చకు పట్టుపట్టడానికి ఈ రూల్‌ను ప్రతిపక్షాలు వాడుకుంటాయి. సభా కార్యకలాపాలు నిలిచిపోవడానికి ప్రతిపక్షాలే బాధ్యత వహించాలని కార్పొరేట్ మీడియా నిందిస్తోంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఎలాంటి కార్యకలాపాలు చేపట్టకుండానే ముగిసిపోతాయేమోనని అది ఆందోళన వ్యక్తం చేస్తోంది. రూల్ 267 కింద చర్చకు లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ నిరాకరించారు. మణిపూర్ హింస, వరదల బారినపడి నష్టపోయిన వాయనాడ్‌కు ప్రత్యేక సాయం, బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందువులపై జరుగుతున్న హింసపై కూడా చర్చ జరగాలని ప్రతిపక్షాలు కోరగా ప్రభుత్వం విముఖత చూపుతోంది. 2012లో మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు ప్రతిపక్ష బిజెపి డిమాండ్ మేరకు బొగ్గు గనుల కేటాయింపు కుంభకోణంపై చర్చించేందుకు అంగీకరించారు. నిర్భయ సామూహిక అత్యాచార ఘటనపై కూడా రోజుల తరబడి చర్చ సాగింది. ఈ చర్చల కారణంగానే లైంగిక దాడి విషయంలో కొత్త చట్టం వచ్చింది.

అయితే ఇప్పుడు కాషాయ పార్టీ మాత్రం పార్లమెంటును తన రాజకీయ సందేశాల కోసం వాడుకుంటోంది. సభలో చర్చల సమయంలో హిందీని ప్రధాన భాషగా రుద్దేందుకు ఆ పార్టీ ప్రయత్నించింది. ఇరువురు సభాపతులు తటస్థ పరిశీలకుల మాదిరిగా కాకుండా బిజెపి ప్రతినిధులుగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వంపై విమర్శలు చేసే ప్రతిపక్ష నేతల మైక్రోఫోన్లను కట్ చేస్తున్నారు. గత దశాబ్ద కాలంగా సభా కార్యకలాపాలు ఏకపక్షంగానే సాగుతున్నాయి. ప్రతిపక్ష ఎంపీలు ప్రభుత్వంపై విమర్శలు చేస్తుంటే వారిని సభ నుండి బహిష్కరిస్తున్న ఉదంతాలు ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయి. హిందూత్వ ప్రచార చిత్రం 'ది సబర్మతి రిపోర్ట్'ను వీక్షించేందుకు మోడీ, ఆయన క్యాబినెట్ సహచరులు ఇటీవల పార్లమెంట్ గ్రంథాలయాన్ని వేదికగా మార్చేశారు. గడచిన రెండు ప్రభుత్వాల పాలనలోనూ ప్రధాని మోడీ పార్లమెంటుకు వచ్చిన సందర్భాలు చాలా అరుదు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సభలో జరిగిన చర్చకు ఇచ్చిన సమాధానాన్ని కూడా ఆయన ఎన్నికల ప్రచారంగా మార్చేశారు. పార్లమెంటులో ప్రతిపక్షం లేవనెత్తిన ప్రశ్నలపై ప్రభుత్వ వైఖరిని ఆయన స్పష్టం చేయలేదు. ఒకవేళ ప్రభుత్వం వైపు నుండి సమాధానాలు వచ్చినా అవి సాదాసీదాగా, దాటవేసే రీతిలో ఉంటున్నాయి. సభలో చర్చ జరపకుండానే అనేక బిల్లులను ప్రభుత్వం ఆమోదింపజేసుకుంది. బిల్లుల ప్రతులు తమకు అందలేదని, ముసాయిదాల అధ్యయనానికి తమకు తగిన సమయం ఇవ్వలేదని ప్రతిపక్షం తరచూ ఫిర్యాదు చేసింది. ప్రతిపక్ష ఎంపీలను ప్రజలు తిరస్కరించారంటూ మోడీ చేసిన ప్రకటన వారి పాత్రను తక్కువ చేసి చూపడమే అవుతుంది.

# జనసేనలో 'బియ్యం' చిచ్చు!



**తొలి సమయం అమరావతి :** ఏపీ రాజకీయాలు కాకినాడ పోర్టు కేంద్రంగా సాగుతున్న రేషన్ బియ్యం అక్రమ రవాణా వ్యవహారం చుట్టే సాగుతున్నాయి. అంతేకాదు ఈ వ్యవహారం జనసేనలో చిచ్చు పెట్టినట్టు కనిపిస్తోంది. ఇద్దరు ముఖ్య నేతల మధ్య కోల్డ్‌వార్ నడుస్తున్నట్లు సమాచారం. ఈ పరిస్థితిని టిడిపి నేతలు తమకనుకూలంగా మార్చుకుంటున్నట్లు ఇరుపార్టీల్లో జోరుగా చర్చ సాగుతోంది. కాగా కూటమిలోని రెండు పార్టీల మధ్య నెలకొన్న విభేదాలను కొన్నేళ్లుగా కాకినాడ పోర్టును తన స్వంత అడ్డాగా మార్చుకొని లక్షల టన్నుల ప్రజా పంపిణీ వ్యవస్థ -పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా విదేశాలకు రవాణా చేసిన వైసిపి నేత తాను కేసుల నుంచి బయట పడేందుకు చక్రం తిప్పుతు న్నట్లు సమాచారం. ఆ మూడు పార్టీలకు చెందిన కొందరి స్వార్ధ, రాజకీయ ప్రయోజనాల మూలంగానే బియ్యం అక్రమ రవాణాపై సమగ్ర దర్యాప్తు, బియ్యం పట్టుబడిన స్టెల్లా నౌక సీజ్, కేసుల నమోదు, బాధ్యులపై చర్యలు చేపట్టట్లేదని ఆరోపణలొస్తున్నాయి. బియ్యం అక్రమ రవాణాను రాజకీయ విమర్శలకు ఉపయోగించడానికి, వీలైన మేరకు కేసులను తాత్సారం చేయడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జూన్‌లో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కాకినాడ పోర్టు ద్వారా రేషన్ బియ్యం అక్రమ రవాణా అవుతోందంటూ సమీక్ష చేసి, కొద్ది మొత్తంలో బియ్యాన్ని పట్టుకొని, ఈ వ్యవహారంలో ఆలిండియా సర్వీస్ అధికారుల పాత్ర ఉందని ప్రకటిం చారు. అనంతరం కొన్ని మాసాల వరకు ఎలాంటి దర్యాప్తు లేదు. ఇటీవల నెల్లూరు పర్యటనలో ఉన్న డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌కు జనసేన పార్టీకి చెందిన కొందరు నాయకులు స్టెల్లా నౌక గురించి ఉప్పందించారు. ఆ నౌకను దాటించేస్తారన్న ఆలోచనతో హుటాహుటిన పవన్ కళ్యాణ్ కాకినాడ పోర్టుకు చేరుకొని నౌకలో అక్రమంగా తరలుతున్న బియ్యాన్ని సీజ్ చేయించేందుకు ప్రయత్నించారు. మామూ లుగా అయితే తమ పార్టీకి చెందిన నాదెండ్ల మనోహర్ సివిల్ సప్లయిస్ శాఖ మంత్రిగా ఉన్నారు. ఆయన్ని అప్రమత్తం చేయకుండా పవన్ కళ్యా ణె నేరుగా కాకినాడకు వెళ్లడంతో చర్చ మొదలైంది. నాదెండ్లపైనా, సివిల్ సప్లయిస్ అధికారులపై నమ్మకం లేకనే పవన్ నేరుగా రంగంలోకి దిగారనీ చెబుతున్నారు. నాదెండ్ల కావాలనే బియ్యం అక్రమ రవాణాపై సాచివేతగా ఉన్నారని అనుమానించడం వల్లనే పవన్ నేరుగా కార్యరంగంలోకి దిగారని సమాచారం. పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాలో కొందరు టిడిపి నేతల ప్రమేయం కూడా ఉందని, వారికి నాదెండ్ల పరోక్షంగా సహకరిస్తున్నారన్న అనుమానం పవన్‌లో ఉందని జనసేన పార్టీలో చర్చ సాగుతోంది. ఇదిలా ఉండగా, వాటాలు కుదరకనే పవన్ కాకినాడకు వెళ్లారన్న ఆరోపణలు ఇటు జనసేనలో ఒక గ్రూపు నుంచి అటు టిడిపి నుంచి వస్తున్నాయి. మొత్తానికి బియ్యం అక్రమ రవాణా జనసేన ముఖ్య నేతల్లో తీవ్ర విభేదాలకు కారణమైందన్న వాదనలు బయలుదేరాయి. ిడిఎస్ బియ్యం అక్రమ రవాణాకు కొందరు టిడిపి మంత్రుల అండదం డలున్నాయని సమాచారం. తమ వారిని రక్షించుకునేందుకు జనసేన మంత్రుల మధ్య నెలకొన్న విభేదాలను వ్యూహాత్మకంగా ఉపయోగ పెట్టుకుం టున్నట్లు టిడిపి, జనసేన పార్టీల్లో చర్చించుకుంటున్నారు. అందుకే కేబినెట్ సబ్ కమిటీ సమీక్షలకే పరిమితమవుతోందని, ఇప్పటి వరకు ఎలాంటి నిర్దిష్ట చర్యలకు, దర్యాప్తునకు నిర్ణయాలు జరగలేదని చెబుతున్నారు. ఇదిలా ఉండగా, కొన్నేళ్లుగా కాకినాడ పోర్టును నడిపిస్తున్న ఓ వైసిపి కీలక నేత, ఆయన కుటుంబం జనసేన, టిడిపి ఎత్తులను తమకనుకూలంగా మార్చుకుంటున్నారని సమాచారం. రేషన్ బియ్యం అక్రమ రవాణా చేసే రైస్ మిల్లర్ల, మాఫియా నెట్ వర్క్ చాలా మట్టుకు కూటమి కనుసన్నల్లోనే ఉందని, వాళ్లని వాళ్లు రక్షించుకునేందుకు ప్రయత్నిస్తారు కాబట్టి మధ్యలో తనకేం కాదని, తాను సులభంగా కేసుల నుంచి బయట పడవచ్చన్న ఆలోచనతో అందుకనుగుణంగా చక్రం తిప్పుతున్నట్లు తెలుస్తోంది.

# కాంగ్రెస్ ప్రభుత్వం స్వేచ్ఛను హరిస్తుంది

### ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపితే నిర్బంధాలా?

### నామ్మీద అక్కసుతో సచివాలయం గేట్లు కూడా తెరవడం లేదు : మాజీ మంత్రి కేటీఆర్



**తొలి సమయం హైదరాబాద్, డిసెంబర్ 6:** కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో స్వేచ్ఛను హరిస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలుపుతుంటే అడ్డుకుంటున్నారని చెప్పారు. ప్రపంచంలో ఎక్కడా లేనట్లుగా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని నగరం నడిబొడ్డున కేసీఆర్ ఏర్పాటు చేశారు. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టి గౌరవించుకున్నామని చెప్పారు. తమమీద అక్కసుతో బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి నాడు కనీసం గేట్లు కూడా తెరవకుండా ఆ మహనీయున్ని నిర్బంధించి, అవమానిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం. కాంగ్రెస్ నిర్బంధిస్తున్నది బీఆర్ఎస్ నేతలను కాదని, అంబేద్కర్‌నని చెప్పారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. అంబేద్కర్ విగ్రహాన్ని నిర్లక్ష్యం చేయడం వెనుక మీ ఉద్దేశమేంటని ప్రశ్నించారు. దళితబంధు తొలగించి అంబేద్కర్ అభయహస్తం తెస్తామన్నారని, ఇప్పటి వరకు దాని అమలు ఊసేలేదని విమర్శించారు. దళితబంధు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న వారిపై దండిగా కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎలాంటి ఏర్పాట్లు చేయలేదన్నారు. వందల మంది పోలీసులను పెట్టి తమను నిర్బంధిస్తున్నారని విమర్శించారు. గురుకులాల్లో 48 మంది విద్యార్థులు చనిపోయారన్నారు. గురుకుల విద్యార్థులను తాము ఎవరెస్ట్ శిఖరాలు ఎక్కిస్తే.. మీరు పాడె ఎక్కిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇదేనా మీరు అంబేద్కర్‌కు ఇచ్చే నివాళి అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ గురుకుల బాటను ఎందుకు అడ్డుకుంటున్నారని నిలదీశారు. ఉత్తరప్రదేశ్‌లో రాహుల్ గాంధీని అడ్డుకుంటే సీఎం రేవంత్ రెడ్డి రాజ్యాంగం గురించి మాట్లాడుతాడని, అయితే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నేతలను అడ్డుకోవడం ఎంతవరకు కరెక్టని విమర్శించారు. రాహుల్ గాంధీ చెప్పేదొకటి చేసేదొకటన్నారు. మీ సీఎంకు జ్ఞానోదయం చేయాలంటూ రాహుల్ గాంధీకి సూచించారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ అసమర్థతను ఎండగడుతామని చెప్పారు. మర్యాద అనేది ఇచ్చిపుచ్చుకునేదని, కావాలని అడుక్కుంటే రాదని ఎద్దేవా చేశారు. కనీసం నెల రోజులు సమావేశాలు జరగాలన్నారు. సచివాలయంలో రేవంత్ రెడ్డి ప్రతిష్టిస్తున్నది తెలంగాణ తల్లి విగ్రహమా లేదా కాంగ్రెస్ తల్లి విగ్రహమా అని ప్రశ్నించారు. ప్రభుత్వం మారినప్పుడల్లా లోగోలు, నంబర్ ప్లేట్లు మారాలా అని ధ్వజమెత్తారు. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాజీవ్‌గాంధీ విగ్రహం పెట్టారని విమర్శించారు. ఉద్యమ సమయంలో ప్రజలు స్వచ్ఛందంగా తెలంగాణ తల్లి విగ్రహాలు పెట్టుకున్నారని చెప్పారు. నాలుగేండ్ల తర్వాత ఎక్కడ తెలంగాణ తల్లి విగ్రహం ఉండాలో.. ఎక్కడ రాజీవ్ గాంధీ విగ్రహం ఉండాలో అక్కడికి పంపిస్తామన్నారు.

## రేషన్ బియ్యం అక్రమ తరలింపుపై ఉక్కుపాదం

### దోషుల్ని పట్టుకునేందుకు ఏపీలో సిట్ ఏర్పాటు

**అమరావతి,డిసెంబర్ 6 :** ఆంధ్రప్రదేశ్ లో రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు కూటమి ప్రభుత్వం ఇప్పటికే పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. ఈ వ్యవహారంలో ఇప్పటి వరకు మొత్తం 13ఎఫ్ఐఆర్‌లు నమోదవగా..వాటిపై లోతుగా దర్యాప్తు చేసి ఈ రేషన్ అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిని బయటకు లాగేందుకు ప్రత్యేక శ్రద్ధచూపుతోంది. ఇందులో భాగంగానే రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ప్రత్యేకమైన సిట్ ను ఏర్పాటు చేసింది. ఆరుగురు పోలీసు ఉన్నతాధికారులతో ఏర్పాటైన ఈ సిట్‌కు చీఫ్‌గా వినీత్ బ్రిజ్ లాల్‌ని నియమించింది. సిట్ బృందంలో ఇద్దరు ఐపీఎస్‌లు, నలుగురు డీఎస్పీలు ఉంటారు. ఇప్పటి వరకు నమోదైన ఎఫఐఆర్‌లపై లోతుగా దర్యాప్తు చేసి 15రోజులకు ఒకసారి ప్రభుత్వానికి సిట్ నివేదిక ఆంధ్రప్రదేశ్‌లో ఉచితంగా సప్లై చేసే రేషన్ బియ్యం పక్కదారి పడుతోందని%ా%కొందరు అక్రమార్కులు..అడ్డదారిలో దేశం నుంచే దాటిస్తున్నారని ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగానే గత నెల రోజుల నుంచి కాకినాడ పోర్టు ద్వారా అక్రమంగా ఆఫ్రికాతో పాటు మరికొన్ని దేశాలకు రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నట్లుగా గుర్తించింది. దీనిపై ఇప్పటికే పకడ్బంది ఏర్పాట్లు చేసింది. ఒక షిప్‌ను కూడా సీజ్ చేసింది. తాజాగా ఈ అక్రమ రేషన్ వ్యవహారాన్ని పూర్తిగా బయటపెట్టేందుకు ప్రభుత్వం ఉమాహేశ్వర్ ,అశోక్ వర్ధన్, బాలసుందరరావు , గోవింద రావు, రత్తయ్య అనే ఆరుగురు ఉన్నతాధికారులో ప్రత్యేకంగా సిట్ ను ఏర్పాటు చేసింది. ఈ ఆరుగురిలో ఇద్దరు ఐపీఎస్ లు, నలుగురు డీఎస్పీలు ఉన్నారు. ఆరుగురు అధికారులో ప్రత్యేక విచారణ బృందాన్ని నియమించింది ప్రభుత్వం. ఈ సిట్‌కు చీఫ్‌గా వినీత్ బ్రిజ్ లాల్‌ని నియమించింది. రేషన్ అక్రమాలతో పాటు విదేశాలు, ఆఫ్రికా కంట్రీస్‌కు తరలిస్తున్నట్లుగా నమోదైన ఎఫ్ఐఆర్‌లపై సిట్ రోజు విచారించనుంది. ప్రతి 15రోజులకు ఒకసారి దీనిపై కేసు పురోగతిపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది. అంతేకాదు ఈ రేషన్ అక్రమాలపై దోషులుగా తేలిన వ్యక్తులను అరెస్ట్ చేసే అధికారాన్ని కూడా సిట్ కు అప్పగించింది ప్రభుత్వం.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101